విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

గురువారం 21 ఆగస్టు 2025 8 పేజీలు

చౌకీవాలా కాదు...

చోర్ వాలా

- మనువాదులు దేశాన్ని ఏలుతున్నారు
- ప్రకృతి సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్నారు
- మోదీ పాలనపై విరుచుకుపడ్డ రచయిత, సాహితీవేత్త, కవి జయరాజ్
- ఘనంగా ప్రారంభమైన ఒంగోలు కళా ఉత్సవాలు
- ఆకట్టుకుంటున్న కళారూపాలు
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన శ్రీకాకుళం కళాకారులు ఆశ్రయ్య

విశాలాంధ్ర-ఒంగోలు : భారతదేశ ప్రధాని మోదీ దేశానికి చౌకి దార్ కాదని, చోర్ దార్ అని ప్రముఖ గాయకులు, రచయిత, సాహితీవేత, ప్రకృతి ప్రేమికులు జయరాజ్ పేర్కొన్నారు. ఒంగోలులోని సివియన్ రీడింగ్ రూమ్ హాలులో ఏపీ ప్రజారాజ్యమండలి ఆధ్వర్యంలో సిపిఐ రాష్ట్ర 18వ మహాసభలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఒంగోలు కళా ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్ర నాయక్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జయరాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలోని అన్ని దేశాలలో ధనిక వర్గం, పేద వర్గం అనేవి రెండుగా ఉన్నాయని, ఆయా దేశాలలో సమ సమాజం నిర్మించడం కమ్యూనిస్టులకు పోరాటాల మార్గము కొంతమేర అనువుగా ఉండేటన్నారు. అయితే భారతదేశంలోకి వచ్చేసరికి కమ్యూనిస్టులకు పేద ధనిక వర్గాల తో పాటుగా కులం, మతం పెద్ద అడ్డుగోడ లుగా నిలిచాయ అన్నారు. వీటిని చేదించుకుంటూ ముందుకు స్వాగతం కత్తి మీద సాము వంటిది అన్నారు. అలాంటి సమాజంలో కమ్యూనిస్టు పార్టీలు పేదలను చైతన్య పరుస్తూ, మాట రాని వాడికి గొంతుకుని, హక్కులను తెలియజేస్తూ, ప్రశ్నించడం నేర్పుతూ, చైతన్య పరుస్తూ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. మూడు రంగుల జెండాను మనువాద పార్టీ నేడు ఎర్రకోటపై జాతీయ జెండా ఎగరవేస్తూ 10 సంవత్సరాలుగా పాలన సాగిస్తున్నాయన్నారు. పది సంవత్సరాల కాలంలో బిజెపి సాధించింది ఏమీ లేదన్నారు. గోమూత్రం తాగటం, గోపెడ అమ్మటం, గాలిని అమ్మటం, ప్రకృతిని అమ్మడం, సహజ సంపదను కొల్లగొట్టడం చేశాయని ధ్వజమెత్తారు. ప్రకృతి ప్రేమికులు కమ్యూనిస్టులు అన్నారు. అటువంటి కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఒక వైపు పార్టీగా, పోరాటాలు సాగిస్తూ, మరోవైపు ప్రజానాట్యమండలిగా ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకు సాగుతూ ఉండటం అభినందనీయమన్నారు. సిపిఐ రాష్ట్ర మహాసభలు విజయవంతం మిగతా 2 లో ...

సమర్ధంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు : అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంపై మున్సిపాలిటీలు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ముఖ్యంగా పారిశుద్ధ్యము, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఒంగోలుతో పాటు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల కమిషనర్లతో బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీల వారీగా కార్యాలయంలో ఉన్న పారిశుధ్య కార్మికుల వివరాలు, ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ, డ్రైనేజీలను శుభ్రం చేయటం, తాగునీటి సరఫరా పై ప్రధానంగా ఆమె సమీక్షించారు. పారిశుధ్య నిర్వహణపై ఐ.వి.ఆర్.ఎస్. ద్వారా ప్రజల నుంచి ప్రభుత్వం అభిప్రాయాలు సేకరిస్తున్నందున పారిశుధ్య పనుల నిర్వహణలో నిర్లక్ష్యం ఉండకూడదు అని స్పష్టం చేశారు. పారిశుధ్యం ప్రస్ఫుటంగా కనిపించేలా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్లతో పాటు పబ్లిక్ హెల్త్ అధికారులు కూడా పాల్గొన్నారు.

సెప్టెంబర్ 27న సీఎం చంద్రబాబు బాపట్ల రాక

విశాలాంధ్ర - బాపట్ల : ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లాలోని సూర్యలంక బీచ్ సెప్టెంబర్ 26,27,28 తేదీల్లో మూడు రోజుల పాటు బీచ్ ఫెస్టివల్‌కు వేదిక కానుంది. ఈ ఏర్పాట్లపై బుధవారం కలెక్టర్ జె.వెంకటమురళి సమీక్ష నిర్వహించారు.పర్యాటక,సాంస్కృతిక, వినోద అంశాలను జోడించి జిల్లా ప్రత్యేకతను చాటేలా ఈ వేడుకలు ఉండాలని ఆయన సూచించారు.మూడు రోజుల పాటు సాంస్కృతిక ప్రదర్శనలు,బీచ్ క్రీడలు, సంగీత నృత్య వినోదం,ఫుడ్ ఫెస్టివల్ వంటి కార్యక్రమాలు సందర్శకులను అలరించనున్నాయి.ఈ ఉత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూర్యలంక బీచ్‌కు రానున్నారు.అదే రోజు రూ.97 కోట్లతో చేపట్టనున్న సూర్యలంక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. సమీక్షా సమావేశంలో టూరిజం రీజనల్ డైరెక్టర్ లక్ష్మీ ప్రసన్న,ఇన్‌ఛార్జ్ జెసి గంగాధర్‌గౌడ్, ఆర్డీవో గ్లోరియ, డిప్యూటీ కలెక్టర్ నాగిరెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, ఏవో మల్లికార్జున,మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి మిగతా అధికారులు పాల్గొన్నారు.

ఆరవ రోజుకు చేరిన ఒంగోలు పుస్తక మహోత్సవం

చలం 'స్త్రీ' పుస్తక శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహణ

విశాలాంధ్ర-ఒంగోలు : పుస్తక మహోత్సవం ఆరవ రోజు బుధవారం కూడా పుస్తక ప్రియుల ఉత్సాహం నడుమ కొనసాగింది. బుధవారం ప్రధానంగా పిల్లల కార్యక్రమాలు, విద్యా సంబంధిత చర్చలు, మరియు చలం గారి విప్లవాత్మక పుస్తకం "స్త్రీ" పై చర్చ జరిగాయి.

కథల పోటీలో విద్యార్థుల ప్రతిభ :-

మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగిన కథలు చెప్పే పోటీలో దాదాపు 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలో విద్యార్థులు తమ సృజనాత్మకతను, వాక్చాతుర్యాన్ని ప్రదర్శించారు. ఈ పోటీ ఫలితాలు రేపు ప్రకటించబడతాయి, మరియు విజేతలకు బహుమతులు ఆగస్టు 24న ప్రదానం చేయబడతాయి.

చలం 'స్త్రీ' పుస్తక శతజయంతి వేడుకలు :-

సాయంత్రం 6 గంటలకు, రచయిత చలం మిగతా 2 లో ...

ఆరవ రోజుకు చేరిన ఒంగోలు పుస్తక మహోత్సవం

రాసిన విప్లవాత్మక పుస్తకం 'స్త్రీ' శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రఖ్యాత మహిళా రచయిత్రి, 'ప్రభవ' వ్యవస్థాపకురాలు చంద్రలత అధ్యక్షత వహించారు. నరసం అధ్యక్షురాలు శ్రీమతి తేళ్ళ అరుణ, కాట్రగడ్డ దయానంద్ ఈ పుస్తకం గురించి, చలం గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని వల్లూరు శివప్రసాద్ నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ వంద సంవత్సరాల క్రితం, సమాజంలో స్త్రీలకు పురుషులతో సమానమైన గుర్తింపు లేని సమయంలో చలం గారు 'స్త్రీ' పుస్తకంలో మహిళల సమస్యలను ధైర్యంగా చర్చించారని అన్నారు. వల్లూరు శివప్రసాద్ మాట్లాడుతూ, చలం గారు తమ రచనల ద్వారా కథలు, అనువాదాలు, నాటకాల రూపంలో సాహిత్యాన్ని అందించారని, అప్పటి సంప్రదాయాలకు విరుద్ధంగా స్త్రీలకు అనుకూలంగా మాట్లాడారని గుర్తు చేశారు. చలం చెప్పిన, "స్త్రీకి శరీరం ఉంది దానికి వ్యాయామాన్ని ఇవ్వండి, ఆమెకు మెదడు ఉంది దానికి జ్ఞానం ఇవ్వండి, ఆమెకి హృదయం ఉంది దానికి అనుభవం ఇవ్వండి" అనే మాటలను వక్తలు పునరుక్తి చేశారు. ఆ తర్వాత, జన విజ్ఞాన వేదికకు చెందిన వెంకటేష్ మాట్లాడుతూ, "ఒక దళారీ పశ్చాత్తాపం (ఎకనామిక్ హిట్ మ్యాన్)" అనే పుస్తకం తనపై చూపిన ప్రభావాన్ని వివరించారు.

నేటి కార్యక్రమాలు :-

నేడు (గురువారం) కూడా పుస్తక మహోత్సవంలో పలు ఆసక్తికరమైన కార్యక్రమాలు జరగనున్నాయి. మధ్యాహ్నం 2:30 గంటలకు పాఠశాల విద్యార్థుల కోసం డ్రాయింగ్ మరియు పెయింటింగ్ పోటీలు ఉంటాయి. సాయంత్రం 3 గంటలకు పుస్తకాలకై నడుక ('వాక్ ఫర్ బుక్స్') కార్యక్రమం జరగనుంది. ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ ఈ వాక్‌ను ప్రారంభిస్తారు. ప్రకాశం జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారీ (ఐఏఎస్), మాజీ ఎమ్మెల్సీ శ్రీ విఠపు బాలసుబ్రహ్మణ్యం, ప్రకాశం జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎ. కిరణ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. సుమారు 100 మంది విద్యార్థులు అద్దంకి బస్టాండ్ నుంచి పుస్తక మహోత్సవ వేదిక వరకు పుస్తక పఠనం యొక్క ప్రాముఖ్యతపై నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్తారు. సాయంత్రం 6 గంటలకు తెలకపల్లి రవి రచించిన ఆరు పుస్తకాలను ఆవిష్కరిస్తారు. ఈ కార్యక్రమానికి ఎస్.వి. బ్రహ్మం అధ్యక్షత వహిస్తారు, మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా హాజరవుతారు. దశరధ, సత్యరంజన్, సత్యాజీ ఆవిష్కరించిన పుస్తకాలపై మాట్లాడతారు. ఆ తర్వాత, సాయంత్రం 7 గంటలకు విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ కార్యదర్శి మనోహర్ నాయుడు ఆధ్వర్యంలో "విద్య - పిల్లలు - ఉపాధ్యాయులు - విద్యావేత్తలు - తల్లిదండ్రులు" అనే అంశంపై చర్చా కార్యక్రమం ఉంటుంది. మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం అధ్యక్షత వహిస్తారు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత ముఖ్య అతిథిగా పాల్గొంటారు.

ద్విచక్ర వాహనం ఢీ - వృద్ధుడికి గాయాలు

విశాలాంధ్ర కొండపి : స్థానిక పొదిలి ఆర్ అండ్ బి రోడ్ లో వృద్ధున్ని ద్విచక్ర వాహన దారుడు బుధవారం సాయంత్రం ఢీకొన్న సంఘటనలో వృద్ధుడికి గాయాలయ్యాయి. వృద్ధుడు ఎస్బిఐ బ్యాంకు ఎదురున రోడ్డును దాటే క్రమంలో రోడ్డుమీద వేగంగా వస్తున్న ద్విచక్ర వాహనదారుడు ఢీకొట్టాడు. ఈ సంఘటనలో వృద్ధుడు కాలు విరిగి అక్కడకక్కడే కోలబడిపోయాడు. దీంతో స్థానికులు 108 అంబులెన్స్ కి ఫోన్ చేశారు. 108 సిబ్బంది అంబులెన్స్‌లో వచ్చి వృద్ధిని వైద్యం కోసం వైద్యశాలకు తరలించారు. సంఘటన పోలీస్ స్టేషన్ పక్కనే జరగడంతో అక్కడే ఉన్న కానిస్టేబుల్ శ్రీకాంత్ స్పందించి వృద్ధున్ని అంబులెన్స్ లోకి ఎక్కించి మానవత్వాన్ని చాటుకున్నాడు.

అక్రమ మద్యం అమ్మకాలపై దాడులు

35 గోవా మద్యం ఫుల్ బాటిళ్లు సీజ్.. ఒక వ్యక్తి అరెస్టు



విశాలాంధ్ర-అర్ధవీడు : కంభం మండలం కంభం గ్రామంలో స్థానిక నెహ్రూ నగర్ ఎందు గోవా మద్యం అమ్మకాలపై కంభం ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అర్ధవీడు మండలం పోతురాజుటూరు గ్రామానికి చెందిన ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 35 గోవా ఫుల్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కొండారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం సీసాలు అమ్మినా, బెల్ట్ షాపులు నిర్వహించినా, అక్రమంగా మద్యం తరలించినా, అక్రమంగా మద్యం కలిగి ఉన్నా, అమ్మినా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

చౌకీవాలా కాదు...

చోర్ వాలా

(మొదటిపేజీ తరువాయి)

కావాలని ఈ సందర్భంగా కోరారు. ప్రారంభ ఉపన్యాసం చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో కమ్యూనిస్టులకి కీలక పాత్ర అన్నారు. ప్రజల హక్కుల కోసం, కార్మిక చట్టాల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించిన ఘన చరిత్ర సిపిఐ ది అన్నారు. అలాగే ప్రకాశం జిల్లాకి చెందిన ఏపీ ప్రజానాట్యమండలి కళాకారులు సినీ దర్శకులు టి కృష్ణ నటుడు మాదాల రంగారావు, మాదాల రవి, దర్శకులు బాబ్జి, గాయకులు వందేమాతరం శ్రీనివాస్, నటులు అజయ్ ఘోష్ వంటి ఎంతోమంది కళాకారులను సినీ రంగానికి అందజేసిన ఘనత ఏపీ ప్రజానాట్యమండలికి దక్కుతుందని, అన్న నల్లూరి వెంకటేశ్వర్లు దక్కుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర మహాసభ సందర్భంగా ఒంగోలుకు వస్తున్న కళాకారులను ప్రజలు ఆదరించాలని, వారి కళారూపాలను తిలకంచాలని, కళలలో మమేకం కావాలని పిలుపునిచ్చారు. నేడు వస్తున్న అశ్లీల, దరిద్రమైన మనువాద కళారూపాలకు ప్రత్యామ్నాయ కళారూపాలు ఏపీ ప్రజానాట్యమండలి కళాకారు ప్రదర్శించే కళారూపాలేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. 23వ తేదీ నుండి జరుగుతున్న సిపిఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ కళాకారులు మానవ సమాజ నిర్మాతలు అన్నారు. కార్పొరేట్ శక్తులకు, పేదలకు మధ్య జరుగుతున్న పోరాటాలలో కళాకారులది కీలకపాత్ర అన్నారు. కొందరు కళ కళ కోసం అని, కాసుల కోసం అని చెప్తుంటే ఏపీ ప్రజానాట్యమండలి కళాకారులు మాత్రం కళ సమాజంలోని మార్పు కోసం, పేదల హక్కుల గొంతుక కోసం అని పేర్కొంటుందని తెలిపారు. ఒంగోలు కళా ఉత్సవాలను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కోరారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నల్లూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కళ కళ కోసం కాదు ప్రజల కోసం అని చాటి చెప్పింది భారత కమ్యూనిస్టు పార్టీ అని పేర్కొన్నారు 1943లో ఇప్టా పేరుతో సిపిఐ అనుబంధ సంఘ ఏర్పాటు చేశారని తెలిపారు అనంతరం 1948లో ఇస్తాను బ్యాన్ చేశారని అన్నారు మళ్లీ 1970 దశకం లో ఆంధ్రప్రదేశ్ ప్రజారాజ్యమండలి పేర్లతో ఉమ్మడి రాష్ట్రంలో ఏర్పాటుచేసి పేద బడుగు బలహీన వర్గాల ఎదుర్కొంటున్న సమస్యలపై పాట రూపంలో అనేక చైతన్య కార్యక్రమాలు శ్రీకారం చుట్టిందన్నారు. ఈనెల 23 24 25 తేదీలలో ఒంగోలు జరిగే రాష్ట్ర మహాసభ%శ్రీబ% జయప్రదం కావాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజారాజ్యమండలి కళాకారులు చేయడం మూడు రోజులు పాటు ఒంగోలులోని సివిఎన్ రేటింగ్ రూమ్ లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమన్నారు

ఆకట్టుకున్న కళారూపాలు

ఈ సందర్భంగా ఏపీ ప్రజానాట్యమండలి కళాకారులు ప్రదర్శించిన కళారూపాలు ఆకట్టుకున్నాయి. ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చంద్ర నాయక్, చిన్నం పెంచలయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఆర్ రామకృష్ణ, కోశాధికారి శామ్యూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆట, పాట, మాట ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శ్రీకాకుళం జిల్లాకు చెందిన జముకుల వాయిద్యకారులు ఆశ్రియ్య ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అలాగే చిన్నారులు ప్రదర్శించిన ఎక్కడమ్మా నువ్వు లేనిది వంటి నృత్య రూపకాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. అలాగే తల్లిని మించిన దేవత, తండ్రిని మించిన దేవుడు, గగనం అంతా ఎర్రబారెను, మారిపోతుందో ఈ కాలం మారిపోతుంది, ఏమైపోతుందో మన రాజ్యాంగం, భారతదేశం భాగ్యసీమరా వంటి పాటలు ప్రేక్షకులను ఆలోచనలు రేకెత్తించాయి.

అవార్డులు అందుకున్న అధికారులకు సన్మానం

విశాలాంధ్ర-కురిచేడు : కురిచేడు మండలంలోని వివిధ శాఖల అధికారులకు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో బెస్ట్ ఎంప్లాయిస్ అవార్డులు పొందిన అధికారులను మండల ఎం ఈ ఎఫ్ అధ్యక్షుడు కేసనపల్లి కోటేశ్వరావు నాయకత్వంలో ఉన్నతాధికారులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల తాసిల్దార్ జి .రజిని కుమారి హాజరయ్యారు. ఉత్తమ అవార్డులు పొందిన ఎంపీడీవో కే జి ఎస్ రాజు , వెలుగు ఏపీఎం అనుపర్తి సైమాన్, రెవిన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ నంబూరి ప్రీతి.. నీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు బొంత యేసు దాసు మాదిగ నియోజకవర్గ అధ్యక్షులు గూడూరీ యోగేశ్వరరావు మాదిగ కురిచేడు మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కంభంపాటి జోసెఫ్ మాదిగ, బడిపాటి మరిదాస్ మాదిగ పెద్దవరం గ్రామ పార్టీ అధ్యక్షులు మాగులూరి రామయ్య మాదిగ, ఎర్రగుంట్ల కోటేశ్వరరావు మాదిగ దేకనకొండ ఎర్రగుంట్ల మోషే కురిచేడు టౌన్ అధ్యక్షులు కంభంపాటి ప్రశాంత్ , కోలా రత్నం సిబ్బంది పాల్గొన్నారు.

ఉల్లి కోడు దోమను సమర్ధవంతంగా నివారణ

విశాలాంధ్ర-కురిచేడు : వరి నారు ప్రధాన పొలాలలో నాటేముందు 200 లీటర్ల నీటిలో 200 ఎం.ఎల్ క్లోరి ఫైరిపాస్ మందును కలిపి ఒక ఎకరా పొలానికి సరిపడినారును 12 నుంచి 14 గంటలు ముంచి నాడినట్లయితే 30 రోజుల వరకు కాండము తులసి పురుగు ఉల్లికూడు దోమను సమర్థవంతంగా నివారించవచ్చునని మండల వ్యవసాయ అధికారి బి సంపత్ కుమార్ తెలిపారు మండలంలో ముసల గంగవరం కల్లూరు గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా గ్రామాలలో సాగు చేసినటువంటి మొక్కజొన్న మరియు వరి పొలాలను పరిశీలించి మొక్కజొన్న పంటలో జింకు లోపం గమనించడం జరిగింది. దీని నివారణకు రెండు గ్రాముల జింకు సల్ఫేట్ ఒక లీటర్ నీటిని కలిపి వారం రోజులు రెండుసార్లు పిసికారి చేయాలని తెలిపారు తూర్పు పడమర దిశలో ప్రతి రెండు మీటర్లకు 20 సెంటీమీటర్లు ఖాళీ బాటిల్ తీయడం వల్ల పంటలకు గాలి వెలుతులు బాగా తగిలి పురుగులు తెగులు తగ్గడంతో పాటు 15% వరకు దిగుబడి పెరుగుతుందని తెలిపారు రైతులు యూరియా కట్టలు బదులుగా నానో యూరియా నానో డీఏపీ వాడాలని తెలియజేశారు. వాటి ప్రయోజనాల గురించి వివరించారు అలాగే నీటి వసతులు ఉన్న రైతులు ఉద్యాన వన పంటలు సాగు చేయడం వలన అది కాదా పొందవచ్చు అని తెలియజేశారు. కౌలుకు సాగు చేసుకునేటువంటి రైతులు వారి పేరు మీద పంట నమోదు చేయడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పి సుధాకర్ ఎన్ స్పందన దయాసాగర్ మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

అధ్వానంగా తర్లుపాడు-మార్కాపురం రహదారి

- గండంగా మారిన గుంటల్లో నీరు
- ఏ గుంట ఎవరి ప్రాణం తీస్తుందో
- మాటలకే మరమ్మతుల హామీ
- హడలెత్తిపోతున్న ప్రయాణికులు

విశాలాంధ్ర - తర్లుపాడు : పాలకులు ఎందరో మారారు.ప్రభుత్వాలు,అధికారులు మారారు.తర్లుపాడు మార్కాపురం రహదారి మాత్రం మరమ్మతులకు నోచుకోవడం లేదని, ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు గుంటల నిండా నీరు చేరి భయం భయంగా ఏ గుంటలో పడి ఎవరి ప్రాణం పోతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఈ రహదారిలో ప్రయాణిస్తే యమపురికి పైసా ఖర్చు లేకుండా పోతారని ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు.ఇటీవల కాలంలో తర్లుపాడు మార్కాపురం రహదారి మరమ్మత్తులకు 17 లక్షలతో మరమ్మతులు చేపడతామని అధికారులు చెప్పారు.అద్వానంగా ఉన్న గుంటలకు కంకర నింపి చేతులు దులుపుకున్నారని ప్రజలు ఆగ్రహిస్తున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు చిన్నపాటి వర్షాలకే గుంటలు నిండా నీరు చేరి, అధ్వాన స్థితిలో ప్రయాణికులకు ప్రయాణం నరకయాతనగా ఉన్న పాలకులకు చీమకుట్టినట్లు కూడా లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుందని,ప్రజలు ప్రభుత్వాన్ని, పాలకులను, అధికారులను విమర్శిస్తున్నారు. పోయిన సంక్రాంతి నాటికి రాష్ట్రంలో ఎక్కడా కూడా గుంటలు లేని రహదారులు ఉండాలని, కూటమి ప్రభుత్వం ఊదరగొట్టిందని, మాటల్లో చెప్పారు కానీ, చేతల్లో అభివృద్ధి చూపలేదని,బహుశా ఈ రహదారి అభివృద్ధికి నోచుకోలేదంటే ఈ రహదారి అధికారులకు కనబడలేదా.. లేకపోతే కేవలం ఎన్నికల సమయంలోనే తర్లుపాడు ప్రజలు గుర్తుకొస్తారా.. తక్షణమే రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టి ప్రజలు ఎవ్వరికి ప్రమాదాలు జరగకుండా ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని,లేకపోతే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ప్రజలు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు.

వర్షాలు పడక ముందు గుంటలను జాగ్రత్తగా చూసుకొని వెళ్లేవారని, ప్రస్తుతం గుంటల నిండా నీరు చేరడంతో ఏ గుంట ఎంత లోతు ఉందో తెలియక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటూ, ప్రమాదాల బారిన పడుతున్నారని, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా పాలకులు, అధికారులు ప్రజలు తీవ్రంగా ఎదుర్కొంటున్న తర్లుపాడు - మార్కాపురం రహదారి సమస్యను దృష్టిలో ఉంచుకొని,ఈ రహదారికి తక్షణమే మరమ్మతులు చేపట్టి భవిష్యత్తులో ఏ ఒక్కరూ ప్రమాదాల బారినపడి ప్రాణాలు కోల్పోకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పింఛన్ కోసం ఎదురుచూపు...

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండల కేంద్రమైన ముండ్లమూరు గ్రామా ఎస్సీ కాలనీకి చెందిన తాతపూడి సుశీల వికలాంగ అభాగ్యురాలు పింఛన్ కోల్పోయి దీనంగా ఎదురు చూస్తోంది. గత 23 సంవత్సరాలుగా పింఛన్ పొందుతున్నప్పటికీ ఇటీవల కుంటి సాగులతో వెరిఫికేషన్ పేరుతో పింఛన్ తొలగించడంతో పలుసార్లు కార్యాలయాల చుట్టూ తిరిగిన అధికారులు కనికరించ కపోవడంతో దీనంగా ఆవేదన చెందుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పింఛను పునరుద్ధించాలని వేడుకుంటుంది.

ఉపాధిహామీ పనులపై అధికారులతో సమావేశం

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా ఆదేశాల మేరకు ప్రతి బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి అధ్యక్షతన మండలంలో సమావేశ నిర్వహణలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో షేక్ మహబూబ్ బాషా అధ్యక్షతన మండల స్థాయి అధికారులతో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సమావేశంలో మండలంలో వివిధ శాఖల ద్వారా అమలు జరుగుతున్న పనుల పనితీరు గురించి చర్చించడం జరిగింది. క్లాప్ మిత్రాల శాలరీలు, పారుశుద్ధ్యం, గ్రామాల్లో తాగునీరు ఉపాధి హామీ పనితీరు తదితర విషయాలపై సమావేశంలో చర్చించడం జరిగింది. ఉపాధి హామీ పథకంలో భాగంగా పండ్ల తోటలకు ప్రభుత్వ అవకాశం ఇచ్చిందని ఈ అవకాశాన్ని రైతులకు తెలియజేసి వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి ఒంగోలు అన్నమ్మ, ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పవన్ కుమార్, పంచాయతీరాజ్ ఏఈ బ్రహ్మయ్య, వెలుగు ఏపిఎం జీవరత్నం వెలుగు సీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కలుజువ్వలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సద్భావన దివస్

విశాలాంధ్ర - తర్లుపాడు : భారత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, మై భారత్ ఆధ్వర్యంలో సద్భావన దివస్ కార్యక్రమాన్ని బుధవారం తర్లుపాడు మండలంలోని కలుజువ్వలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించినట్లు మై భారత్ కోఆర్డినేటర్ పి వెంకట కాశయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి సంవత్సరం ఆగస్టు 20న సద్భావన దివస్ కార్యక్రమాన్ని జరుపుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా తర్లుపాడు మండలం కలుజువ్వలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీ నిర్వహించి,గెలిచిన విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రామారావు,అజయ్ కుమార్,మై భారత్ కోఆర్డినేటర్స్ పి వెంకట కాశయ్య,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

ఎంపీడీవో పి. శ్రీదేవి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మండలాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని ఎంపీడీవో పి.శ్రీదేవి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయా శాఖలకు సంబంధించిన పనులు ఎంత మేర పూర్తి చేశారో తెలియజేయాలన్నారు. ప్రతివారం జరిగే సమావేశానికి పూర్తి చేసిన పనుల వివరాలను నివేదిక రూపంలో అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజు ఏఈ ఎం వెంకటేశ్వర్లు, ఎంఈఓ ఎస్కే కాలేశావలి, ఏపీఎం ఎం హనుమంతరావు, సీసీలు వెంకట సుచీంద్ర, కే రత్నకుమారి, తదితరులు పాల్గొన్నారు.

తూనికలు,కొలతల అధికారుల ఆకస్మిక దాడులు

విశాలాంధ్ర-పీసీపల్లి, పొన్నలూరు : పీసీపల్లి పొన్నలూరు మండలాలలో బుధవారం తూనికలు, కొలతల శాఖల అధికారులు పలు వ్యాపార సంస్థలపై ఆకస్మిక దాడులు నిర్వహించి నాలుగు కేసులు నమోదు చేశారు. పీసీపల్లి మండలంలోని పెదఅలవలపాడులో ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా వసూలు చేస్తున్నారని ఫిర్యాదు రావడంతో లీగల్ మెట్రాలజీ శాఖ ఇనిస్పెక్టర్ మహమ్మద్ కరీముల్లా ఆధ్వర్యంలో పొన్నలూరు మండలంలోని కే అగ్రహారం పిసిపల్లి మండలంలోని పెదఅలవలపాడు గ్రామాలలో పలు దుకాణాలపై దాడులు చేశారు. కూల్ డ్రింక్స్ ఎంఆర్పి కంటే అధిక ధరలకు అమ్మకాలు కొనసాగిస్తున్న వ్యాపారులపై కేసులు నమోదుచేసి రూ 16 వేల రూపాయలు జరిమానా విధించినట్లు ఇనిస్పెక్టర్ మహమ్మద్ కరీముల్లా తెలిపారు. ఎమ్మార్పీ ధరల కంటే అధిక రేట్లకు విక్రయించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేసి జరిమానా విధిస్తామని హెచ్చరించారు

23 మంది వికలాంగులకు నోటీసులు జారీ

13 మందికి సదరం సర్టిఫికెట్లు రిజెక్ట్

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలోని సుంకేసుల గ్రామం లో దాదాపు 13 మంది వికలాంగుల పెన్షన్‌లు పూర్తిగా రద్దు చేసినట్లు నోటీసులు ఇవ్వడం జరిగింది. మరియు అసలు పూర్తి వైకల్యం కలిగిన వారికి కాలు చేతులు పడిపోయిన వారి పెన్షన్‌లు రద్దు చేయడం జరిగిందని కొంతమంది పెన్షన్ దారులు లబోదిబో అంటున్నారు. డాక్టర్‌లు చూసి చూడనట్టు మమ్మల్ని మాకు సదరం సర్టిఫికెట్‌లో 40శాతం పైన ఉన్న కూడా మమ్మల్ని పెన్షన్ దారుల పరిగణలోకి తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేసారు. అనంతరం మాకు పెన్షన్ రాదని చెప్పడానికి ఈ నెలలో ఇంటింటికి నోటీసులు ఇచ్చారని పెన్షన్ దారులు ఇదెక్కడి న్యాయం అంటూ మమ్మల్ని పట్టించుకునే వారు లేరా అంటూ ఆందోళన చెందారు. పై ఫోటో లో ఉన్న వ్యక్తి పూర్తి వ్యకల్యం కలిగి మంచానికే పరిమితం అయినా దూదేకుల మస్తాన్ వలి (తండ్రి) పెద్ద అస్సాన్ 78శాతం వైకల్యం కలిగి ఈయన గత కొంత కాలంగా ఆక్సిడెంట్ అయ్యి కొన్ని సంవత్సరాలుగా ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడుతూ వచ్చిన పెన్షన్‌తో కాలం గడుపుతూ జీవనం కొన సాగిస్తున్నాడు.

చిరు వ్యాపారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: సీఐ రామారావు

విశాలాంధ్ర-దర్శి : దర్శి పట్టణ పరిధిలో చిరు వ్యాపారులు వ్యాపారస్తులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే కేసులు నమోదు చేస్తామని సీఐ వై రామారావు అన్నారు. ప్రధాన రహదారుల వెంట సైడ్ కాలువలు ఆక్రములను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని కాలువలపై ఎటువంటి వ్యాపారాలు నిర్వహించవద్దని ఈనెల 22వ తేదీ లోపు కాలువలు ఆక్రమించుకొని వ్యాపారం నిర్వహించే వారు రోడ్లపై వ్యాపారాలు నిర్వహించుకునే వారు తక్షణమే తొలగించుకోవాలని సూచించారు. నిబంధన అతిక్రమించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్సై మురళి మాట్లాడుతూ ప్రధాన రహదారులు వెంట నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని మున్సిపల్ అధికారులు మీ కేటాయించిన ప్రదేశాల్లో మీరు వ్యాపారాలు నిర్వహించుకోవాలని అన్నారు. పోలీస్ సిబ్బంది చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

నీటి కాలువల్లో పూడికతీత పనుల్లో నాణ్యత ప్రాధాన్యం

విశాలాంధ్ర-ఒంగోలు : నీటి కాలువల్లో పూడికతీత, జంగిల్ క్లియరెన్స్ పనుల్లో నాణ్యత ముఖ్యమని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఇరిగేషన్ అధికారులతో బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లాలో వివిధ నీటి కాలువల్లో జరుగుతున్న ఈ పనులలో పురోగతిపై ఆమె సమీక్షించారు. నాగార్జున సాగర్, రామతీర్థం, మోపాడు, కంభం చెరువుల నుంచి నీళ్లు సరఫరా అయ్యే కాలువల్లో చేపట్టిన పనుల పురోగతిని ఇరిగేషన్ ఎస్. ఈ. వరలక్ష్మి ఈ సందర్భంగా కలెక్టరుకు వివరించారు. ఎస్.డి.ఎం.ఎఫ్. పనులను టెండర్ల ద్వారా చేపట్టామన్నారు. రూ.10 లక్షల లోపు విలువైన పనులైతే ఆయా సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టినట్లు తెలిపారు. కాగా, ఈ పనులను సకాలంలో పూర్తి చేయడంతో పాటు నాణ్యత కూడా అత్యంత కీలకమఅన్నారు.

ఈ దిశగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. భూగర్భ నీటిమట్టం పెంచేందుకు ఆయా ప్రాంతాలను బట్టి నీటి సంరక్షణ నిర్మాణాలు చేపట్టేందుకు ప్రతిపాదనలను కూడా రూ పొందించాలని చెప్పారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఈ.ఈ.లు, భూగర్భ నీటివనరుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

31 లోపు పంటల బీమాకు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలో పంటలు సాగుచేసిన రైతులందరూ ఈ నెల 31వ తేదీ లోపు పంటల బీమాలు నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కే ప్రకాష్‌రావు తెలిపారు. బుధవారం మండలంలోని గొట్లగట్టు చినమన గుండంగ్రామాల్లో నీ రైతు సేవా కేంద్రాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పంటల భీమా నమోదుకు ఈనెల 31వ తేదీ వరకు కేంద్ర ప్రభుత్వం గడువు పొడిగించిందన్నారు. వరి పంటకు రూ860 లు కంది పంటకు 4 30,, సజ్జ కు 156, మిరపకు 4500, మినుముకు 205 నువ్వు పంటకు 130 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. రైతులు పట్టా పాస్ పుస్తకం ,ఆధార్ కార్డు, బ్యాంక్ పుస్తకం, పంట సాగు ధ్రువీకరణ పత్రల ను తీసుకువెళ్లి సమీపంలోని మీసేవ కేంద్రంలో నమోదు చేయించుకోవాలన్నారు.

కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ వర్తిస్తుందని, వారు కూడా పంట రుణాలు పొందవచ్చు అన్నారు. పశువైద్యాధికారి వి రాజలక్ష్మి మాట్లాడుతూ పశుపోషకులకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గురించి వివరించారు. పశువుల ఆరోగ్యం బాగా లేకపోతే దగ్గరలోని పశు వైద్య కేంద్రంలో వైద్యాధిపశువైద్యాధికారిని ,గాని పశువైద్య సిబ్బందిని గాని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు రవికాంత్ ,విక్రం ఆయా గ్రామాల గ్రామ వ్యవసాయ సహాయకులు మని కృష్ణ, విజయ్ ,రైతులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర-ఒంగోలు : కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరాకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నందున సిబ్బంది ప్రవర్తన వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. విద్యుత్ శాఖ అధికారులతో బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వ్యవసాయ, పరిశ్రమలకు విద్యుత్ డిమాండు - సరఫరా, పీఎం సూర్యఘర్, ఆర్.డి.ఎస్.ఎస్ పనులు, స్మార్ట్ మీటర్లు, నూతన సబ్ స్టేషన్ల నిర్మాణ పనుల్లో పురోగతి, సిబ్బంది - ఖాళీలు, గ్రీవెన్స్ అర్జీల పరిష్కారం, ఐ. వి. ఆర్. ఎస్. సర్వేలో ప్రజల నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్, తదితర అంశాలపై ఆమె సమీక్షించారు. ఆయా అంశాలపై ఏపీ సిపిడిసిఎల్ ఎస్.ఈ. కట్టా వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా కలెక్టరుకు వివరించారు. ఖాళీగా ఉన్న ఏ.ఈ.ఈ. పోస్టులను భర్తీ చేయటానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సిబ్బందితో నిర్వహణ విధులు చేస్తున్నామన్నారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ పనిచేసే ప్రాంతంలోనే సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీని ద్వారా సేవలలో నాణ్యత పెరుగుతుందని, ప్రజలలోనూ సానుకూల దృక్పథం ఏర్పడుతుందని చెప్పారు. ప్రధానంగా ఐ.వి.ఆర్.ఎస్ సర్వేలో విద్యుత్తుశాఖ సేవలపై ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరిగేలా చూడాలన్నారు. దోర్నాల, మార్కాపురం, ముండ్లమూరు, చీమకుర్తి, పెద్దారవీడు, ఎర్రగొండపాలెం, సంతనూతలపాడు, పామూరు, మద్దిపాడు మండలాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఆర్.డి.ఎస్.ఎస్. కార్యక్రమంలో భాగంగా గ్రామాలకు కొత్తగా వేస్తున్న 3-ఫేస్ విద్యుత్ లైన్ల పనులు కూడా వేగవంతం చేయాలని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఈ.ఈ.లు, డి. ఈ.ఈ.లు, నెడ్ క్యాప్ అధికారులు పాల్గొన్నారు.

తొలగించిన దివ్యాంగుల పెన్షన్లు పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మార్కాపురం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో అర్హత ఉన్న 3500 మంది దివ్యాంగుల పెన్షన్లను తొలగించడం జరిగిందని, ఆ పెన్షన్లను వెంటనే వారికి మంజూరు చేయాలని కోరుతూ బుధవారం మండల కేంద్రమైన కొనకనమిట్లలోని ఎంపీడీవో కార్యాలయంలో, ఇన్చార్జి ఎంపీడీవో కే శ్రీనివాస్ రెడ్డికి వైఎస్ఆర్సిపి దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతి రెడ్డి గోపాల్ రెడ్డి మార్కాపురం నియోజకవర్గ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు నుసుము బాలచంద్రుడు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు గొంగటి కరుణయ్య పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : దీర్ఘ కాలికంగా వ్యాధులు ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలని ముండ్లమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు ఎం జాస్మిన్, జంగా వెంకటేశ్వర రెడ్డి అన్నారు. మండలంలోని పసుపుగల్లు, సింగనపాలెం గ్రామాలలో బుధవారం టీబి ముక్త భారత్ అభియాన్ సర్వేలో భాగంగా మొబైల్ ఎక్సరే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ వయసు పైబడిన వారు, రోగ నిరోధక శక్తి తగ్గిన వారు, ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడేవారు, బరువు తక్కువగా ఉన్న150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

స్త్రీ శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్

విశాలాంధ్ర-పామూరు : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళా పక్షపాతి అని కనిగిరి ఏఎంసీ యారవ రమా శ్రీనివాస్ అన్నారు. అందుకోసం మహిళల కు ఉచిత బస్సు ప్రయాణం కల్పించారని,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న శ్రీ శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఉచిత బస్సు వద్ద గుమికూడిన మహిళా ప్రయాణికులు లకు లక్ష్మీనరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు తో కలసి రమా శ్రీనివాస్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడికైన ప్రభుత్వం కేటాయించిన బస్సులలో ప్రయాణం చేయవచ్చన్నారు. మహిళలు వెంట ఆధార్, ఓటర్, పాన్, ఏదైనా గుర్తింపు కార్డు తో ఉచితంగా జీరో టికెట్ పొంది ప్రయాణం చేయవచ్చునని తెలియజేశారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీవీ ప్రసాద్

విశాలాంధ్ర-త్రిపురాంతకం : రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయడమే ప్రదమ కర్తవ్యం అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీవీ ప్రసాద్ అన్నారు. త్రిపురాంతకం మండలంలోని స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం బుధవార మండల కార్యదర్శి దాసరి మల్లికార్జున ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కేవీవీ ప్రసాద్ మట్లాడుతూ ఈనెల 20 నుండి 25 వరకు సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలు ఒంగోలు పట్టణంలో జరగనున్నాయి.20 నుండి 23 వరకు సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నయని ప్రసాద్ తెలిపారు.ఈ మహాసభలో రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించటం జరుగుతుందన్నారు.3 రోజులపాటు ప్రజా నాట్య మండలి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సినీ రంగ ప్రముఖులు,కళాకారులు పాల్గొని ప్రదర్శలను చేయడం జరుగుతుంది అన్నారు.23 న సాయంత్రం 2 మహా ప్రదర్శన ర్యాలీ,భారీ బహిరంగ సభ జరుగుతుంది. ఈ బహిరంగ సభకు 20 వేలమంది ప్రజలు చేర వచ్చని తెలిపారు.బహిరంగ సభలకు సంబంధించిన కార్యాచరణ, సమీకరణ ఇప్పటికే పూర్తి అయిందని వివరించారు.కేవలం వైపాలెం నియోజకవర్గం నుండి సుమారు 1000 మందిని తరలిస్తున్నట్లు తెలిపారు.కేంద్రం, రాష్ట్రంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరు, వివిధ రాజకీయ పార్టీల వైఖరిపై ఈ మహా సభలలో ప్రస్థావించడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో గతంలో జగన్మోగన్ రెడ్డి పరిపాలన, ప్రస్తుతం చంద్రబాబు పరిపాలన చూశామన్నారు. ఎవరు అధికారంలో వున్నా ప్రజల సమస్యలపై ద్రుష్టి పెట్టడం లేదని, వాటిని పరిష్కరించడంలో పూర్తిగా విఫలం అయ్యాం న్నారు. వాటిపై చర్చ జరిపి భవిషత్తు కార్యాచరణ పై నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది అన్నారు.మహా సభలను జయప్రదం చేయటమే ప్రధమ కర్తవ్యం అన్నారు.కమ్యూనిస్ట్ ఐక్యత దిశగా మహా సభలు జరగనున్నయన్నారు.ఈ మహాసభలకు సీపీఎం రాష్ట్ర నాయకులు శ్రీనివాసరావు హాజరు కావడం జరుగుతుంది అన్నారు.23 జరిగే మహా సభకు జాతీయ కార్యదర్శి రాజా,కె నారాయణ, తెలంగాణా కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు,రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి శ్రీనివాస్, నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య,పట్టణ కార్యదర్శి కాశీం, సీనియర్ నాయకులు వైటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరి

ఎస్సై పి.చౌడయ్య

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరి అని యర్రగొండపాలెం ఎస్సై పి.చౌడయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేశ్ మండపాల ఏర్పాటు మొదలు నిమజ్జనం వరకు అన్ని నిబంధనలను పాటించడంతో పాటు, ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అందరూ సహకరించాలంటూ కోరారు. ఇందుకోసం పోలీస్ వెబ్సైట్ ద్వారా ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. వచ్చిన దరఖాస్తులపై పోలీసులు ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి అనుమతులు మంజూరు చేస్తాం న్నారు. ప్రభుత్వం విడుదల చేసిన యాప్ ద్వారా పూర్తి అనుమతులు పొందాలని తెలిపారు. అనుమతి పొందిన ప్రదేశాలలో మాత్రమే మండపాలు ఏర్పాటు చేయాలి. రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్ల వాడకంపై నిషేధం ఉంటుంది. వివాదాస్పద ప్రదేశాలలో మండపాలు ఏర్పా టు చేయకూడదన్నారు. శాంతి, సామరస్యంతో ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. గణేష్ మండపాలు రోడ్డుపై పెట్టొద్దాన్నారు. ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలి వినాయకుని మండపాల సమీప ప్రాంతంలో ఎవరైనా మద్యం సేవిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

మద్యం,ముత్తు పదార్థాల నిర్మూలనకు ఐక్య ఉద్యమాలు

ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మస్తాన్‌బీ

విశాలాంధ్ర-కొండపి : రాష్ట్రంలో క్రైమ్ రేటు పెరగడానికి ప్రధాన కారణం మద్యం మత్తు పదార్థాలేనని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్కే మస్తాన్ బి అన్నారు. ఐద్వా ప్రకాశం జిల్లా మహాసభలు రెండవ రోజు బుధవారం కొండపిలో నిర్వహించారు. మహిళా సమస్యల పరిష్కారం కోసం, మద్యం ముత్తు పదార్థాలు నిర్మూలన కోసం ఐక్య ఉద్యమాలకు ఐద్వా మహాసభలు ద్వారా పిలుపునిచ్చారు. మహిళలు సామాజికంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, నిత్యం అత్యాచారాలు, హత్యలు, ఆకృత్యాలు పెరగటానికి కారణమైన మద్యం మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విశాల ఐక్య ఉద్యమాలు నిర్మించాలని ఐద్వా ప్రకాశం జిల్లా మహాసభలు నిర్ణయించాయి. మహాసభను ఉద్దేశించి ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్.కె మస్తాన్‌బీ మాట్లాడుతూ కేంద్ర నేర పరిశోధనా సంస్థ వివరాల ప్రకారం ఏడాదికేడాది నేరాలు, ఘోరాలు తీవ్ర రూపం దాలుస్తున్నాయని అన్నారు. గడచిన సంవత్సర కాలంలో 35 వేల మందిపై అఘాయిత్యాలు జరిగాయని అన్నారు. ప్రతి గంటకు 20 మందిపై అత్యాచారాలు జరుగుతున్నాయని అన్నారు. క్రైమ్ రేటు విపరీతంగా పెరగడానికి ప్రధాన కారణం మద్యం ముత్తు పదార్థాలు వెచ్చలవిడిగా దొరకటమేనని అన్నారు. అశ్లీల వెబ్సైట్లు, పోర్న్ వీడియోలు ఈ దుశ్చర్యలకు పురుషులను ప్రేరేపిస్తున్నాయని అన్నారు. ఘోరాలకు పాల్పడిన దోషులపై సకాలంలో విచారణ జరిగి, శిక్షలు పడకపోవడం, రాజకీయ నాయకులు అధికారం, ధనవంతులు ప్రభావితం చేసి దోషులను రక్షిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ, మనధర్మశాస్త్రాన్ని నెత్తికెత్తుకోవడం సిగ్గుచేటని అన్నారు. ఈ భావజాలానికి వ్యతిరేకంగా సమైక్య ఉద్యమాలను నిర్మించాలని అన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం నుండే దేశంలో మహిళలు సమానత్వం కోసం, సాంఘిక దురాచారాల నిర్మూలన కోసం అనేక ఉద్యమాలు చేశారని అన్నారు. యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు జి ఉమామహేశ్వరి, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పీ కల్పన, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బండి వీరాస్వామి సంఘీభావ సందేశాలు ఇచ్చారు. ప్రజానాట్యమండలి గాయకులు సుజాత, ఏ సూరిబాబు, వి. రూబెన్, మల్లెల బాబురావు బృందం ఆలపించిన మహిళా గీతాలు ప్రేక్షకులను అలరింపజేశారు. చివరిగా ఆహ్వాన సంఘం తరఫున కేజీ మస్తాన్, మల్లెల కొండయ్య, అంగలకుర్తి బ్రహ్మయ్య మాట్లాడుతూ ఈ మహాసభల జయప్రదానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

జొన్నలు పంపిణీ

విశాలాంధ్ర-పిసీపల్లి : మండలంలోని పెదఅలవలపాడు పశు వైద్యశాలలో బుధవారం డాక్టర్ మద్దిరాల ఆవుల రెడ్డి రైతులకు ఎర్ర జొన్నలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పశు వైద్యుడు మాట్లాడుతూ మండలానికి 9.5 టన్నులు ఎర్ర జొన్నలు వచ్చి ఉన్నాయని 5 కిలోల జొన్నల బ్యాగ్ కు 89.38 రూపాయలు రైతులు చెల్లించాలన్నారు. అసిస్టెంట్లు కొండలు మాలకొండా రెడ్డి రైతులు పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయిలో పథకాల అమలులో సమన్వయం కీలకం

విశాలాంధ్ర -తాళ్లూరు: క్షేత్ర స్థాయిలో అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుకు మండల స్థాయిలో అన్ని శాఖల సమన్వ యం మరింత కీలకమని ఇన్‌చార్జి ఎంపీడీఓ సానికొమ్ము సత్యం అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం మండల స్థాయి అధికారుల సమన్వయ సమావేశం ఎంపీడీఓ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతి ష్టాత్మకంగా నిర్వహిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఎంత వరకు చేరుతు న్నాయి. వాటి వివరాలు ఎప్పటి కప్పుడు ఎంపీడీఓ కార్యాల యానికి తమ శాఖల పధరిలో సమాచారం ఇవ్వాలని చెప్పారు. డిప్యూటీ తహసీల్దార్ ఫణీంద్ర , వ్యవసాయాధికారి ప్రసాదరావు , ఎంఈఓ -2 సుధాకర్ రావు, ఎపీఓ వెంకటరావు, ఎపీఎం సుధాకరరావు, హౌసింగ్ ఎఈ హనుమంతరావు, ఆర్ డబ్ల్యుఎస్ ఎఈ వాలి , ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బాపట్ల పట్టణ సీఐ రాంబాబు బుధవారం పట్టణంలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.శక్తి యాప్ వలన ఉపయోగాలు,సైబర్ నేరాలు,రోడ్డు భద్రత నియమాలు,మహిళా సంబంధిత చట్టాలు,డ్రగ్స్ వలన కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు వివరించారు.విద్యార్థుల అభ్యున్నతికి, ఉన్నతమైన లక్ష్యాలను సాధించడానికి తగిన మెళకువలను సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళలు తక్షణం పోలీస్ సహాయం పొందేందుకు శక్తి యాప్ ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. యాప్‌లో ఎస్ఓఎస్ బటన్‌ను నొక్కితే స్థానిక పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం వెళ్లడంతో దగ్గరలో ఉన్న పోలీసులు సహాయం అందిస్తారని తెలిపారు.ప్రస్తుత కాలంలో యువత సోషల్ మీడియా,మొబైల్ యాప్స్, ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలను విస్తృతంగా వినియోగిస్తున్నా రని,ఈ నేపథ్యంలో సైబర్ నేరాలు పెరుగుతున్నాయనే విషయాన్ని విద్యార్థులకు తెలియజే శారు.అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దని,వ్యక్తిగత సమాచారం, పాస్‌వర్డ్‌లు ఇతరులతో పంచు కోవద్దని హెచ్చరించారు. ఎలాంటి సైబర్ వేధింపులు ఎదురైన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు,లేదా 1930 నెంబర్‌కు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. బాలికలపై జరిగే వేధింపులు,లైంగిక దాడుల నుండి ప్రస్తుత చట్టాలు ఏవిధంగా రక్షణ కల్పిస్తాయో విద్యార్థులకు వివరించారు.డ్రగ్స్ విని యోగం వల్ల కలిగే హానికరప్రభావాలపై ప్రత్యేకంగా చర్చించారు.డ్రగ్స్ కారణంగా విద్యార్థుల ఆరోగ్యం, మానసికస్థితి,విద్యా భవిష్యత్తు అన్నీ నాశనం అవుతాయని హెచ్చరించారు.

రైతులకు ఎరువుల వాడకంపై అవగాహన

విశాలాంధ్ర - రేపల్లె : ఉప్పుడి గుడ్డికాయలంకలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.బుధవారం జరిగిన కార్యక్రమంలో రైతులకు పంటల సంరక్షణ,ఎరువుల వినియోగం,పురుగుమందుల వాడకం తదితర అంశాలపై రేపల్లె మండలం వ్యవసాయ అధికారి మహేష్ రైతులకు అవగాహన కల్పించారు.రైతులకు ఈ- క్రాప్ బుకింగ్,వరి పంటలలో ఆకుముడత పురుగు నివారణకు చర్యలు,ప్రొఫెనోఫాస్ 2మి.లీ లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు.రేపల్లె మండలంలో రైతులకు ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ క్రమంలో రైతు సేవా కేంద్రాలకు యూరియా,ఇండెంట్ పంపించడం జరిగిందని తెలియజేశారు.

అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధం

విశాలాంధ్ర - రేపల్లె : నగరం మండలంలోని గాలివారిపాలెం గ్రామంలో బుధవారం వంటగ్యాస్ లీకై మంటలు వ్యాపించడంతో రెడ్డి వరలక్ష్మి వీరాస్వామిలకు చెందిన ఇల్లు అగ్ని ప్రమాదంలో కాలిపోయినట్లు రేపల్లె ఫైర్ స్టేషన్ అధికారి వై.వెంకటేశ్వరరావు తెలిపారు.ఇరుగుపొరుగువారు ఇచ్చిన సమాచారం అందగానే ఫైర్ సిబ్బంది వెంటనే ప్రమాద స్థలానికి వెళ్లి మంటలను అదుపు చేశారు.ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని ఆస్తి నష్టం రూ.లక్ష వరకు ఉంటుందని ఫైర్ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు.

వినాయక ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి: ఎస్సై అమరవర్ధన్

విశాలాంధ్ర-కొల్లూరు : వినాయక ఉత్సవాలు నిర్వహించే వ్యక్తులు తప్పనిసరిగా అన్నిరకాల అనుమతులు తీసుకోవాలని కొల్లూరు ఎస్ఐ జానకి అమరవర్ధన్ హెచ్చరించారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినోత్సవం నేపథ్యంలో గ్రామాలలో బహిరంగ ప్రదేశాలలో వినాయకుడి ప్రతిమలు ఏర్పాటు చేసే వ్యక్తులు తప్పనిసరిగా కమిటీగా ఏర్పడాలని సూచించారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాలలో నిర్వాహకులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎటువంటి వివాదాలు చోటుచేసుకోకుండా శాంతియుత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. వినా యక చవితి సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు చోటుచేసుకోకుండా పోలీసు పహారా ఉంటుందని, అవసరమైన పక్షంలో సిబ్బందిని పెంచి బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

చీరాలలో ర్యాప్ ముఠా హల్‌చల్

- ❍ యువకుడిపై కత్తితో దాడి
- ❍ నాలుగు లక్షలు నగదు చరవాణి అపహరణ
- ❍ కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు

విశాలాంధ్ర - వేటపాలెం : తక్కువ ధరకు బంగారం ఇస్తామని నమ్మించి విజయవాడకు చెందిన ఓ యువకుడిని రప్పించి దాడి చేసిన ఘటన బుధవారం వేటపాలెం మండలం లక్ష్మీపురంలో కలకలం రేపింది.వివరాల్లోకి వెళ్తే విజయవాడకు చెందిన షేక్ రెహమాన్ బంగారం వ్యాపారం చేస్తూ ఉంటాడు.ఇన్‌స్టాగ్రామ్‌లో బంగారం తాకట్టులో ఉందని,విడిపించుకున్నాక తక్కువ ధరకు విక్రయిస్తామని ఒక పోస్ట్ చూడగా,అందులోని కాంటాక్ట్ నంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నాడు.ఈ క్రమంలో లక్ష్మీపురానికి చెందిన ముఠా సభ్యులు రెహమాన్‌ను చీరాలకు రమ్మని నమ్మబలికారు.చీరాల రైల్వే స్టేషన్‌కి చేరుకున్న రెహమాన్‌ను ముఠా సభ్యులు తమ అక్క పేరుపై బంగారం ఉందని,ఆమెను ఇంటి నుంచి తీసుకెళ్లి బ్యాంకుకు వెళ్దామని చెప్పి లక్ష్మీపురానికి తీసుకెళ్లారు.అక్కడ ఐదుగురు వ్యక్తులు రెహమాన్‌పై కత్తులతో దాడి చేసి,అతని దగ్గర ఉన్న రూ. 4 లక్షల నగదు,సెల్‌ఫోన్‌ను అపహరించి పారిపోయారు.దాడిలో తీవ్రంగా గాయపడిన రెహమాన్ తప్పించుకుని చీరాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నాడు.బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టి,ఈ ఘటన వెనుక లక్ష్మీపురానికి చెందిన రౌడీ షీటర్ మల్లెల రాజేష్ ,అతని బృందం ఉన్నట్లు గుర్తించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

అంబేద్కర్,బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహాల నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - యద్దనపూడి : పేదలపాలిట ఆశాజ్యోతి,అభాగ్యుల పాలిట భవిష్యత్ కాంతి,అసమానతలనే చీకటిని చీల్చి అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగుల తెచ్చిన దార్శనికుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మండల టిడిపి అధ్యక్షులు నల్లపునేని రంగయ్య చౌదరి అన్నారు.మండలంలోని గన్నవరం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ప్రతిష్టించే నిమిత్తం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దళితుడి పుస్తకంలో ఆయనో అక్షరం,భారత జాతికి దిక్సూచిగా నిలిచి కోట్లాదిమంది బహుజనుల జాతకాలను మార్చిన మహా రచయిత, పాలనా దక్షుడు,అంతర్జాతీయ స్థాయిలో భారత కీర్తి పతాకాలను రెపరెపలాడించిన ధన్యజీవి అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటీసీ మెంబర్ చుండి రంగనాయకమ్మ,ఎంపీటీసీ మెంబర్ గొట్టిపాటి సతీష్ కుమార్,గ్రామ సర్పంచ్ పల్లెపోగు అన్నమ్మ,దూళిపాళ్ల కుమారస్వామి, సోమేపల్లి నరసింహారావు,సోమేపల్లి బాబు, చెరుకూరి సురేంద్ర,పత్తిపాటి రాజేష్,పఠాన్ అహమ్మద్ ఖాన్,పఠాన్ వలి ఖాన్,వేల్పుల వీరస్వామి, కాకాని ఏసోబు,దూళిపాళ్ల హరి బాబు,కాకాని జైమేష ఇంకా పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అద్దంకి ఎక్సైజ్ స్టేషన్‌ను తనిఖీ

విశాలాంధ్ర - అద్దంకి : ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ ఒంగోలు హేమంత్ నాగరాజు బుధవారం అద్దంకి ఎక్సైజ్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో 17 బార్లకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు చెప్పారు.రెండు కల్లుగీత కార్మికులకు కేటాయించినట్లు చెప్పారు.రిఫండబుల్ ఫీజు 5 లక్షలు నిర్ణయించినట్లు చెప్పారు.అద్దంకికి ఒక బార్ కేటాయించామన్నారు. బిజినెస్ సమయాన్ని ఉదయం 10 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు పొడిగించినట్లు చెప్పారు.దరఖాస్తుదారులు ఈనెల 26వ తేదీ లోపు ఆన్లైన్లో గాని ఆఫ్లైన్లో గాని దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - నిజాంపట్నం : నిజాంపట్నం ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి రెండవ విడత కౌన్సెలింగ్ అనంతరం మిగిలిన ఫిట్టర్,డీజిల్ మెకానిక్,కోప ట్రేడులో ఉన్న ఖాళీలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నిజాంపట్నం ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ పి.ఉమామహేశ్వరిదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 26వ తేదీ లోపు ఊఅ.ఖజా.స్త్రశీజ.అఅ ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు సెల్ : 8074516183కు లేదా నిజాంపట్నం ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో సంప్రదించాలని ఆమె తెలిపారు.

హెచ్ఐవిపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - చీరాల టౌన్ : రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ విభాగం సహాయంతో బుధవారం మహిళా మండలి ప్రాజెక్టు ఆధ్వర్యంలో లూథరన్ కాలేజీ చీరాలలో ఐఈసి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ వెంకట్రావు మాట్లాడుతు హెచ్ఐవి గురించి చాలా అపోహలు ఉన్నాయని,అవి దోమకాటువలన రాదని,మరుగుదొడ్లు వాడటం వలన రాదని,కలసి భోజనం చేయటం ద్వారా రాదని,వస్త్రూమార్పిడి ద్వారా రాదని,ఉమ్ము ద్వారా రాదని,ఒకరి చెప్పులు ఒకరు వేసుకోవటం రాదని తెలియజేసి ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ లో భాగంగా సీయోనుకుమారి,విజయ్ బాబు,సంధ్యరాణి,గీత,దానమ్మ,జ్యోతి,దివ్య బాను శిరీష,కాలేజీ ప్రిన్సిపాల్ పుష్పరాజు,చిన్నపాప,సుమ కాలేజీ యాజమాన్యం,విద్యార్థులు పాల్గొన్నారు.

దోమల నిర్మూలనతో వ్యాధుల నియంత్రణ

విశాలాంధ్ర - నిజాంపట్నం : దోమల నిర్మూలనతోనే వ్యాధులను నియంత్రించవచ్చునని కూచినపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ డి.నాగర్జున అన్నారు.ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా బుధవారం మండలంలోని ప్రజ్ఞం జడ్పీ హై స్కూల్‌లో విద్యార్థులకు దోమల నివారణకు తీసుకోవలసిన చర్యలు గురించి అవగాహన కల్పించారు.ఆయన మాట్లాడుతూ 1897లో సర్ రోనాల్డ్ రాస్ అనే శాస్త్రవేత్త ఆడ అనాఫిలిస్ దోమలు మలేరియా వ్యాధిని వ్యాప్తి చేస్తాయని కనుగొన్న దినాన్ని గుర్తుగా ప్రతి సంవత్సరం ఆగస్టు 20న ప్రపంచ దోమల దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు.దోమల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు.దోమల నివారణకు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని చెప్పారు.వర్షాకాలంలో ఇంటి పరిసరాల్లో దోమలు వేగంగా వృద్ధి చెందుతాయని దీంతో డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు వ్యాపిస్తాయని చెప్పారు.ఇంటి పరిసరాలలో నీరు నిల్వలు ఉండకుండా చూసుకోవాలన్నారు.ఉపయోగించని వస్తువుల్లో నిల్వ ఉన్న నీరును ఎప్పటికప్పుడు తొలగించాలని చెప్పారు.ముఖ్యంగా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు మురళి,కాసులు,పీహెచ్ఎన్ లక్ష్మి,ఏఎన్ఎం ఫిరోజా, ఆశ వర్కర్ రత్నకుమారి,పాఠశాల ఉపాధ్యాయులు వెంకటస్వామి పాల్గొన్నారు.

మళ్లీ అద్దంకి నుంచే పోటీ చేస్తా..!

- మెజారిటీతో గెలిచి జగనన్నకు గిఫ్ట్ ఇస్తాం
- అద్దంకి వైసీపీ ఇన్‌చార్జి పాణెం చిన్న హనిమిరెడ్డి

విశాలాంధ్ర - సంతమాగులూరు : రాబోయే ఎన్నికల్లోనూ వైసీపీ తరపున మళ్లీ అద్దంకి నుంచే పోటీ చేస్తాను,మీ అందరి సహకారంతో మంచి మెజారిటీతో గెలిచి అధినేత జగనన్నకు గిఫ్ట్‌గా ఇస్తామని వైసీపీ అద్దంకి ఇన్‌ఛార్జ్ పాణెం చిన్న హనిమిరెడ్డి తెలిపారు. బుధవారం సంతమాగులూరు మండలం పుట్టావారిపాలెం కూడలిలో ఉన్న ఓ కళ్యాణ

మండపంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ సభను మండల కన్వీనర్ పూట్ల నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హనిమిరెడ్డి హాజరై మాట్లాడుతూ ఇటీవల తమ ఇంట్లో జరిగిన శుభకార్యాలు,వ్యక్తిగత పనులు మీద పార్టీ శ్రేణులు, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి రాలేకపోయా నన్నారు. ఇదే అవకాశంగా కొందరు చిల్లర రాజకీయాలు చేస్తూ,తనపై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వైఫల్యాలను వైసీపీ శ్రేణులు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ప్రతి గ్రామం, పల్లెల్లో పర్యటించి ప్రజలను చైతన్య పరచాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంతమాగులూరు జడ్పీటీసీ సభ్యుడు అడవి శ్రీనివాసరావు, బాపట్ల జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు ఈదా శ్రీనివాసరెడ్డి,అద్దంకి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు గోలి రమణబాబు,అద్దంకి నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు తేలకుట్ల మురహరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర - రేపల్లె : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటం వలన దోమల వ్యాప్తిని అరికట్టవచ్చునని తద్వారా దోమల వలన సంక్రమించే వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని మునిసిపల్ కమిషనర్ కె.సాంబ శివరావు అన్నారు. ప్రపంచ దోమల దినోత్సవం సంద ర్భంగా మునిసిపల్, ఆరోగ్య శాఖ అధికారులు ఆంధ్రరత్న మునిసిపల్

హైస్కూల్ విద్యార్థులతో కలిసి దోమల వలన వచ్చే వ్యాధుల గురించి పట్టణంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు.ఇంటి పరిసరాలలో మురుగు నీరు నిల్వ లేకుండా చూడాలని,ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలని,దోమ తెరలు వాడాలని నినాదాలు చేస్తూ ప్రజలను చైతన్య పరిచారు. అనంతరం పట్టణంలోని ఖాళీ నీటి కుంటలలో ఆయిల్ బాల్స్ వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సముద్రాల రమేష్,షేక్ నాతిక్,షేక్ షాహిన్, శానిటరి ఇన్‌స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు,శానిటేషన్ సెక్రటరీలు సురేంద్ర కుమార్, కళ్యాణి,ఆరోగ్య శాఖ సిబ్బంది,మున్సిపల్ వర్కర్లు,ఆశాలు పాల్గొన్నారు.

ఎంపీడీవో జ్యోతిర్మయికి సీపీఐ నేతల సత్కారం

విశాలాంధ్ర - సంతమాగులూరు : సీపీఐ సంతమాగులూరు మండల సమితి ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్తు అభివృద్ధి అధికారి జి.జ్యోతిర్మయికి బుధవారం చిరుసత్కారం చేశారు.ఇటీవల జరిగిన స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఉత్తమ అధికారిగా జ్యోతిర్మయి సేవా పురస్కారం

అందుకున్నారు. ఈసందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి షేక్ ఖాదర్ బాషా,వ్యవసాయ రైతు సంఘం నాయకులు బూదాల వీరయ్య,ఎస్టీయూ నేత షేక్ ముస్తఫా తదితరులు ఎంపీడీవోను శాలువాతో సన్మానించారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ,మెరుగైన సేవలు అందిస్తూ భవిష్యత్తులో ఉన్నత పదవులు, పురస్కారాలు స్వీకరించాలని వారు ఆకాంక్షించారు.

మహిళల భద్రతకు శక్తి యాప్

విశాలాంధ్ర - వేమూరు : మహిళల భద్రత కోసం శక్తి యాప్ ఎంతగానో దోహదపడుతుందని వేమూరు ఎస్సై జి.శ్రీనివాసరావు తెలియజేశారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్న శక్తి యాప్‌పై కుచ్చెల్లపాడు హైస్కూల్లో విద్యార్థులకు అవగాహన సదస్సు

నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసరావు మాట్లాడుతూ బాలికలు ఏదన్నా ప్రమాదంలో ఉన్నట్లయితే శక్తి యాప్ ఉపయోగించి ఒక బటన్ నొక్కడం ద్వారా పోలీసులకు సమాచారం అందించవచ్చు అన్నారు.దీని ద్వారా జీపిఎస్ స్థానాన్ని గుర్తించి ప్రమాద స్థలాన్ని పోలీసులు చేరుకోవచ్చున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బాపట్ల జిల్లాకు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య పేరు పెట్టాలి

విశాలాంధ్ర - చీరాల టౌన్ : జిల్లాకు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య పేరు పెట్టేవరకు పోరాటం ఆగదని, ప్రాణాలు ఉన్నంత వరకు పోరాటాలు చేస్తామని పలువురు పేర్కొన్నారు. చీరాల ఎన్ఆర్పియం హైస్కూల్‌లో వాకర్స్ అసోసియేషన్ వారితో చీరాల జిల్లా సాధన జేఏసీ కన్వీనర్ డాక్టర్ దేవరాజు అసోసియేషన్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో సమావేశమయ్యారు. చీరాల జిల్లా కేంద్ర ప్రాముఖ్యతను తెలియజేసి,బాపట్ల జిల్లాను దుగ్గిరాల గోపాలకృష్ణయ్య జిల్లాగా పేరు మార్చాలని అన్నారు. చీరాలను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ వాకర్స్ అసోసియేషన్ సభ్యులందరి సపోర్ట్ కావాలని కోరారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రామకృష్ణ, సురేష్, ప్రసాద్, మురళి,

శ్రీరామ్ మాట్లాడుతూ చీరాలను జిల్లా కేంద్రం చేయాలని, ఆంధ్ర గోపాలకృష్ణ పేరు పెట్టాలని, తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ ఆగస్టు 29న బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో అర్జీలు స్వీకరించడానికి జిల్లాల పునర్విభజన మంత్రుల సంఘం రానున్నదన్నారు. చీరాలను జిల్లా కేంద్రంగా చేస్తూ బాపట్ల జిల్లాకు ఆంధ్ర రత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య పేరు పెట్టాలి అనే నినాదంతో చీరాలలో ఉండేటువంటి అన్ని రాజకీయ పార్టీలు,వ్యాపార సంఘాలు,ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ సంఘాల,వివిధ రకాల సంఘుల నాయకులందరూ కలిసి వచ్చి 29న అర్జీల రూపంలో తెలియ పరచవలసినగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురుప్రసాద్,గ్రంథి నారాయణమూర్తి, దోగుపర్తి వెంకట సురేష్, వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

రైతులు పొగాకు సాగు చేయవద్దు

విశాలాంధ్ర - యద్దనపూడి : రైతులు పొగాకు సాగు చేయవద్దని ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చెప్పాలని వ్యవసాయ శాఖ అధికారి ఎన్‌విపి కుమారి అన్నారు. మండలం లోని అనంతవరం, సూరవరపు పల్లె గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది' నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె

మాట్లాడుతూ ఈ సంవత్సరం తెల్లబర్లీ, నల్లబర్లీ పొగాకు సాగు చెయ్యవద్దని,నారు మడులు కూడా పెంచవద్దని తెలిపారు.కంపెనీలు ప్రలోభాలు పెట్టినా మోసపోవద్దన్నారు. కౌలు రైతులు కౌలు కార్డులు పొంది పంట నమోదు చేయించుకోవడం ద్వారా ప్రయోజనాలు ఉన్నాయన్నారు. రైతు భరోసా కేంద్రాలలో పంట నమోదు చేయించుకోవాలని, మట్టి నమూనాల ఫలితాలను బట్టి ఎరువులు వాడుకోవాలని,అధిక రసాయనిక ఎరువులు వాడటం వలన నేల భౌతిక స్వరూపం మారి దిగుబడులు తగ్గుతాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుదే తారక రామారావు,కొరటాల వంశీకృష్ణ,కోయ సతీష్,పోపూరి హనుమంతరావు, పోపూరి సాంబశివరావు, కొరటాల వీరయ్య, నర్రా చంద్రశేఖర్, చౌదరి, ఏఈఓ మధుప్రియ వీఏఏ సీమ రైతులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన కనపర్తి

విశాలాంధ్ర - యద్దనపూడి : యద్దన పూడి మండలం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ బాజీ కుమార్తె జన్మదిన వేడుకలలో మండల టిడిపి నాయకులు కనపర్తి నాగేశ్వరరావు పాల్గొని చిన్నారిని ఆశీర్వ దించారు. యద్దనపూడిలో జరిగిన కార్యక్ర

మంలో పాల్గొని,కేక్ కట్ చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో కోయ సతీష్,సూరిశెట్టి శ్రీనివాసరావు,షేక్ బాజీ, కొండల రాయుడు, నర్రా చంద్రశేఖర్, సతీష్, గండు వీరశంకర్, గండు గోపికృష్ణ,రసూల్, పి.సుధాకర్, మోషే, యలమంద తదితరులు పాల్గొన్నారు.

23న సీపీఐ రాష్ట్ర మహాసభలకు తరలిరండి

విశాలాంధ్ర - సంతమాగులూరు : సీపీఐ రాష్ట్ర 28వ మహాసభలను జయప్రదం చేయాలని సంతమాగులూరు మండల సమితి నాయకులు పిలుపునిచ్చారు.బుధవారం పుట్టావారిపాలెంలో మండల కార్యదర్శి షేక్ ఖాదర్ బాషా ఆధ్వర్యంలో గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈ సంద

ర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 23న ఒంగోలులో జరిగే సీపీఐ రాష్ట్ర మహాసభలకు సంతమాగులూరు మండలం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు భారీగా తరలిరావాలని కోరారు.ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ సీపీఐ అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పుట్టావారిపాలెం శాఖ సహాయ కార్యదర్శి మాదాల యల్లమందయ్య, వ్యవసాయ రైతు సంఘం నేత బూదాల వీరయ్య,నేతలు షేక్ నాగూర్ వలి తదితరులు పాల్గొన్నారు.

నూతన చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : విద్యార్థులు నూతన చట్టాలపై అవగాహన పెంచుకోవాలని నిజాంపట్నం ఎస్సై కందుల తిరుపతిరావు అన్నారు. బుధవారం నిజాంపట్నంలోని వికాస్ స్కూల్ విద్యార్థులకు ఈవ్ టీజింగ్,సైబర్ నేరాలు,రోడ్డు సేఫ్టీ,మాదక ద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థుల పాత్ర (డ్రగ్స్ వద్దు బ్రో),నూతన చట్టాల పట్ల అవగాహన కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన

మాట్లాడుతూ విద్యార్థులు ఈవ్ టీజింగ్,ర్యాగింగ్ లాంటివి చేయకూడదన్నారు.యువత డ్రగ్స్,మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని,వాటికి దూరంగా ఉండాలన్నారు.రోడ్డు ప్రమా దాల నివారణ జాగ్రత్తలు, ట్రాఫిక్ నిబంధనల గురించి విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలను జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దోనేపూడి రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పార్టీ నాయకులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ

సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో సాంకేతిక పరిజ్ఞానానికి నాంది పలికిన ఆధునిక భారత స్ఫూర్తి దాత దూరదృష్టితో ఆధునిక భారతదేశ నిర్మాణానికి బాటలు వేసిన నాయకుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.రాజీవ్ గాంధీ ప్రధానిగా ఐటీ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు చేశారని ప్రధాన మంత్రి నుంచి సర్పంచ్ వరకు నిధులను మళ్లించి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా గ్రామాల్ని అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిబోయినా గిరి,బహుజనశక్తి బాపట్ల పట్టణ అధ్యక్షులు గోళ్ళమూడి కిరణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పెదపాల సుబ్బారెడ్డి,దగ్గుమల్లి రాజు,మాజీ కౌన్సిలర్ నక్కల రాంబాబు,యుగంధర్,దాసు తదితరులు పాల్గొని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రేపల్లె : మేరా యువభారత్ గుంటూరు ఆదేశాల మేరకు రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా అహ్మదీయ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ రేపల్లె ఆధ్వర్యంలో విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్‌లో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ సాజిద్ భాషా మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఆధునీకరణపై దృష్టి సారించిందని, కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో రాజీవ్ గాంధీ అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టారన్నారు. సెక్రెటరీ సయ్యద్ తాహెర్ అహ్మద్ మాట్లాడుతూ దేశంలో కంప్యూటరైజేషన్, టెలికమ్యూనికేషన్ విప్లవం ఘనత రాజీవ్ గాంధీకే చెందుతుందన్నారు. చందోలు జూనియర్ కాలేజీ డైరెక్టర్ సద్దాం నియాజీ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రిజ్వాన సుల్తానా,పి.అనిల్ కుమార్,శశి కుమార్,రవి మాస్టర్,విద్యార్థులు పాల్గొన్నారు.

మంచం పట్టిన మార్కాపురం

వేగంగా వ్యాపిస్తున్న వైరల్ ఫీవర్

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం ప్రజలు మంచం పట్టారు. వైరల్ ఫీవర్ వేగంగా వ్యాపిస్తోంది. దీనితో జ్వరపీడితులు చికిత్సకోసం ఇటు ప్రభుత్వ, ఆటు ప్రైవేటు వైద్యశాలలకు క్యూ కడుతున్నారు. జీజీహెచ్ వైద్యశాలకు రోజు రోజుకూ జ్వర పీడితులు వచ్చే సంఖ్య పెరుగుతూనే ఉంది. మరోవైపు ప్రైవేటు వైద్యశాలలు కూడా పలువురు ఆశ్రయించి చికిత్స పొందుతున్నారు. జ్వరం, జలుబు, దగ్గు, ఒళ్లు నెప్పులతో బాధప డుతున్నారు. మార్కాపురం పట్టణంలోని వివిధ ప్రాంతాలతోపాటు సమీప ప్రాంతాల నుంచి పలువురు రోగులు జీజీహెచ్ క్కు వచ్చి చికిత్స పొందుతున్నారు. ఈనెల 1 నుంచి 19 వరకు అధికారిక లెక్కల ప్రకారం 194 మంది జ్వర పీడి తులు చికిత్స పొందగా 32 మంది ఇన్‌పేషెంటుగా వైద్యశాలలో చికిత్స పొందారు. పట్టణంలో సుమారు 20 ప్రైవేటు వైద్యశాలలు ఉన్నాయి. అవి కూడా రోగులతో నిండిపోతున్నాయి. పలువురు జ్వరపీడితులు నీరసంతో ఇబ్బంది పడటంతో సెలై న్ బాటిల్స్ పెట్టించుకుంటున్నారు. శివారు ప్రాంతాల్లో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా ఉంది. అంతర్గత రోడ్లు లేకపోవడంతో కొద్దిపాటి వర్షానికే నీరు గుంతల్లో నిలబడి మరుసటిరోజుకు బురదగా మారి దోమల వ్యాప్తికి కారణం అవుతోంది.

ప్రత్యేక వార్డు ఏర్పాటుచేశాం - రామచంద్రరావు, జీజీహెచ్ సూపరింటెండెంట్ :- జ్వర పీడితుల కోసం మార్కాపురం జీజీహెచ్లో ప్రత్యేక వార్డు ఏర్పాటుచేశాం. చికిత్స అందిస్తున్నాం. ప్రజలు కాచి చల్లార్చిన నీటినే తా గాలి. కలుషితమైన ఆహారం, జంక్‌ఫుడ్స్ తిన వద్దు. టెస్టు చేయించుకోండి. దోమల నుంచి స్వీయరక్షణ చర్యలు తీసుకోవాలి.

హెచ్.ఐ.వి నియంత్రణపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - గిద్దలూరు : పట్టణంలోని రచెర్ల గేట్ వద్ద హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ ప్రాజెక్టు వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు సమగ్ర ఐ ఈ సి ప్రచార రథం 2025 కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో హెచ్. ఐ. వి అనగా ఏమీ? అది ఎలా వ్యాప్తి చెందుతుంది. ఎలా వ్యాప్తి చెందదు. హెచ్. ఐ .వి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. వస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.అనే విషయాలపై అవగాహన కల్పించడం జరిగినది. ఈ వ్యాధికి చికిత్స లేదు .నివారణ ఒక్కటే మార్గం. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చిన్న చూపు లేకుండా సమాజంలో ఎలా కలిసి జీవించాలో తెలియచేయడం జరిగింది. క్షయవ్యాధి, సుఖవ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగినది, కండోమ్ ఉపయోగం గురించి ,హెచ్ ఐ వి/ఎయిడ్స్ ఆక్ట్ 2017 గురించి తెలియ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం రమేష్ సార్ ,టీచర్లు, హెచ్ .ఓ. సి సిబ్బంది ఏ ఎన్ ఎం విజయ కుమారి, ఓ ఆర్ డబ్లూ భవాని, రిబ్కా, సునీత, కరుణ 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అధికారులపై దాడులు చేస్తే సహించేదిలేదు

విశాలాంధ్ర -కంభం : మంగళవారం రాత్రి సంధ్యాలజిల్లా శిఖరం అటవీశాఖ చెక్‌పోస్ట్ వద్ద విధినిర్వహణలో ఉన్న అటవీశాఖ సిబ్బందిపై శ్రీశైలం ఎమ్మెల్యే అనుచరులు దాడిచేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వఉద్యోగులు సంఘం తాలూకా అధ్యక్షులు ముక్కు ప్రసాదరెడ్డి బుధవారం కంభంలో ఒక ప్రకటనలోతెలిపారు. శాసనాలుచేసి ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉండవలసిన వారే ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేయటం దిగ్భ్రాంతి కలిగిస్తున్నది అయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిజిఈఏ తాలూకా కార్యదర్శి రంగస్వామి రెడ్డి, ట్రెజర్ వెంకట రంగయ్య అటవీశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

సకాలంలో సర్వే పూర్తి చేయాలి

విశాలాంధ్ర-అర్ధవీడు : నిర్నిత టైం లో సర్వేలు పూర్తిచేయాలని డివిజనల్ అభివృద్ధి అధికారి బి.బాలు నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన అర్ధవీడు మండల పరిషత్ కార్యాలయం నందు ఫీల్డ్ స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ సర్వేలను, వర్క్ లను ఇచ్చిన వెంటనే ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని కోరారు. ఆలస్యం అయినట్లయితే లబ్ధిదారులకు నష్టం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరరాజు మాట్లాడుతూ నిర్ణీత గడువులోగా పూర్తి చేసినట్లయితే అభివృద్ధి ఫలాలు లబ్ధిదారులకు చేరుతాయి అన్నారు. ముందుగా అర్ధవీడు మండలం కాకర్ల గ్రామ సచివాలయాన్ని గౌరవ డివిజనల్ అభివృద్ధి అధికారి బి.బాలు నాయక్ గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది పనితీరుని మెరుగు పరుచుకొని అన్ని సర్వేలను సకాలంలో పూర్తి చేయ వలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

బాబు ష్యూరిటీ -మోసం గ్యారెంటీ

విశాలాంధ్ర - పెద్ద దోర్నాల : పెద్ద దోర్నాల మండలంలోని, చింతల ,బోడె నాయక్ తండ, బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఎర్రగొండపాలెం వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల వరకు దోర్నాల మండల కన్వీనర్ గంట వెంకటరమణారెడ్డి బుధవారం. ప్లే కార్డ్తో బాబు షూరిటీ మోసం గ్యారంటీ, కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ మోసపూరిత మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ, రీకాలింగ్ కార్యక్రమం నిర్వహించారన్నారు.. బాబు ప్రవేశపెట్టిన బూటకపు హామీలను ప్రజల ముందు విప్పి చెబుతూ అలాగే ప్లే కార్డును ప్రదర్శించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలల్లో అందించిన మేలును వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గంటా వెంకట రమణారెడ్డి., సర్పంచ్ భూమనీ వెంకటయ్య, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీ ధరలకే ఎరువులు విక్రయించాలి

విశాలాంధ్ర-కొండపి : ఫెర్టిలైజర్స్ వ్యాపారులు ఎరువులను రైతులకు ఎంఆర్పి ధరలకే అమ్మాలని సింగరాయకొండ ఏ డి ఏ ఈ నిర్మల కుమారి సూచించారు. కొండపి మండలం పరిధి లోని ఎరువులు మరియు పురుగు మందుల దుకాణాలను బుధవారం ఏ డి ఏ ఈ నిర్మల కుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులో భాగంగా గోడౌన్ లో స్టాకు కి రిజిస్టర్ నందు స్టాక్ కి ఏమైనా వ్యత్యాసాలు ఉన్నాయా లేదా డిబిటీ మిషన్ స్టాక్ రిపోర్ట్ తీసుకొని తనిఖీ చేశారు. డీలర్స్ అందరు ఎరువుల ఎమ్మార్పీ ధరకు మాత్రమే అమ్మాలని సూచించారు. అధిక ధరలు కి అమ్మితే కటిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.అదేవిధంగా కల్తీ ఎరువులు, విత్తనాలు అమ్మిన, లైసెన్స్ లేకుండా అనధికారికంగా అమ్మిన చట్టపరంగా చర్యలు తీసుకోవబడును అని తెలియపరిచారు. ముఖ్యంగా రైతులు అందరు కూడా డీలర్స్ దగ్గర ఎరువులు మరియు పురుగు మందులు కొనుగోలు చేసేటప్పుడు రసీదు తప్పనిసరిగా తీసు కోవాలని సూచించారు. వ్యవసాయ అధికారి ఎం మాల్యాద్రి, విస్తరణ అధికారి పి .కుమార్, పాల్గొన్నారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్,
జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర.
సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టు చట్టం -2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు-2002 నిబంధన 9తో చదివే సెక్షన్ 13(12) కింద అతనికి సంక్రమించిన అధికారాలను ఉపయోగించి వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు ఈ కింద పేర్కొన్న రుణగ్రహీతలకు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా సంబంధిత నోటీసులో పేర్కొన్న బకాయిలను తిరిగి చెల్లించవలసిందిగా ఈ కింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పైన పేర్కొన్న చట్ట నిబంధనల్లో నిబంధనల 9తో చదివే సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు ఈ కింద వివరించిన షెడ్యూల్ ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని,ఈ ఆస్తితో ఏ ఒప్పందాలైనా ఈ కింద పేర్కొన్న మొత్తం బకాయి మరియు దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైనవాటి కొరకు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ బ్రాంచ్ చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత, హామీదారు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

వ. నం.	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎకౌంట్ నం.	డిమాండ్ నోటీసు తేదీ మొత్తం బకాయి	ఆస్తి యొక్క వివరాలు	స్వాధీనత రకం & తేదీ
1	గోకరకొండ కిరణ్‌కుమార్, గోకరకొండ లక్ష్మి శివపార్వతి HL0000000139450	15- జనవరి-25 13-జనవరి-25 నాటికి రూ. 2081807	ఆంధ్రప్రదేశ్-523184, పూర్వపు ప్రకాశం జిల్లా, ప్రస్తుతం బాపట్ల జిల్లా, చీరాల ఉప-జిల్లా, చీరాల మండలం, తోటవారిపాలెం పంచాయతీ, ఏపూరుపాలెం గ్రామ సర్వే నం.497/5, బ్లాక్ నం.3, డోర్ నం.3-99ఎ, అసెస్‌మెంట్ నం.1339, 600 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాలో ఎలక్ట్రిక్ ఎస్.సి. నం.575, అన్ని ఫిక్చర్లతో ఆర్‌సిసీ భవనంతో పాటు 205.96 చదరపు గజాల స్థలం. హద్దులు: ఉత్తరం: గంగిశెట్టి సత్యనారాయణ స్థలం-57 అ॥లు, దక్షిణం: పాపనపోతురాజు స్థలం-76 అ॥లు, తూర్పు: గోళాకారం పున్నయ్య స్థలం, 17-09 అ॥లు. పడమర: పంచాయతీరోడ్డు.	లాంఛన స్వాధీనత స్వాధీనత తేదీ: 18-ఆగస్టు -2025

తేదీ : 21.08.2025
ప్రదేశము: బాపట్ల
అధీకృత అధికారి
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

వేరుశెనగ రైతులకు శిక్షణ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని కావూరివారిపాలెం గ్రామంలో జాతీయ నూనె గింజల మిషన్ పథకం కింద వేరుశనగ రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త కృష్ణవేణి మాట్లాడుతూ వేరుశనగ పంట వేసిన రైతులు పైరులో జింక్,జిప్సంలను వేసుకొని సూక్ష్మ పోషకాల లోపాలను తగ్గించుకోవాలని సూచించారు.రసం పీల్చు పురుగుల నుండి పంటను కాపాడటానికి వేప గింజల కషాయాన్ని వాడాలని,స్పైనో సాడ్ను నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు.చీరాల సహాయ వ్యవసాయ సంచాలకులు రత్నకుమారి మాట్లాడుతూ ప్రతి రైతు ప్రభుత్వం అందించే పథకాల లబ్ధి కోసం ఈ కెవైసి తప్పనిసరిగా చేయించు కోవాలన్నారు. ఎన్ఎంఈఓ పథకం కింద చీరాల మండలంలో 174 క్వింటాళ్ల విత్తనాలు రాయితీపై అందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి నిర్మలాదేవి,ఏఈఓ రామారావు,వీఏఏ జ్యోతి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

దమ్ము చక్రాలతో రోడ్లపై తిరగరాదు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : మైనర్లు వాహనాలు నడిపితే వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని జిల్లా రవాణా శాఖ అధికారి పరంధామిరెడ్డి అన్నారు.బుధవారం మండలంలో వాహనాలు తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు.ఆటో వారు పరిమితికి మించి అధికలోడుతో ఉంటే చర్యలు తప్పవు అన్నారు.దమ్ము చక్రాలకు రబ్బరు తొడుగులు అమర్చుకొని రోడ్లపై రావాలన్నారు.ట్రాక్టర్ దమ్ము చక్రాలతో రోడ్లపై తిరుగుతున్న ఎల్.అంకమ్మరావు,కిషోర్ బాబులకు అపరాధ రుసుము విధించి కేసు నమోదు చేశారు.

నిజాంపట్నం సంతలో డ్రోన్‌తో పర్యవేక్షణ

విశాలాంధ్ర - నిజాంపట్నం : నేరాల నియంత్రణకు,ప్రజా రక్షణకు డ్రోన్ కెమెరాలను వినియోగిస్తున్నట్లు నిజాంపట్నం ఎస్సై కందుల తిరుపతిరావు అన్నారు.నిజాంపట్నంలోని సంత బజార్లో బుధవారం జరుగుతున్న సంతలో ప్రజల రక్షణ,భద్రత దృష్ట్యా దొంగతనాలు, అవాంఛనీయ ఘటనలు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఎస్సై డ్రోన్‌ను ఎగురవేశారు.ప్రజా రక్షణలో భాగంగా ఎస్సై కందుల తిరుపతిరావు పెట్రోలింగ్ నిర్వహించి డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షించారు.ఆయన వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యభిచార గృహాలపై దాడి

- ఏడుగురు అరెస్టు,కేసు నమోదు

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల పట్టణంలో ఇళ్లను అద్దెకి తీసుకొని వ్యభిచారం నిర్వహిస్తున్న రెండు గృహాలపై పట్టణ సీఐ ఆర్.రాంబాబు ఏకకాలంలో దాడులు నిర్వహించారు.పట్టణ పరిధిలోని వివేకానంద కాలనీ,ప్యాడిసన్ పేటలో అద్దెకి తీసుకున్న ఇళ్లల్లో యువతులను రప్పించి వ్యభిచారం చేస్తున్నారని సమాచారం మేరకు దాడి చేసినట్లు తెలిపారు.ఈ దాడుల్లో నలుగురు యువతులను ఒక విటుడిని ఇద్దరు నిర్వాహకులను అదుపులోకి తీసుకొని విచారించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ దాడుల్లో ఎస్సై విజయ్ కుమార్,మహిళా ఎస్సై చంద్రావతి,హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్,కానిస్టేబుల్స్ మనోజ్,పోతురాజు,కాటమరాజు, మహిళా కానిస్టేబుల్ రవి కుమారి పాల్గొన్నారు.

డ్రగ్స్ ముప్పు నుంచి యువతను కాపాడుదాం

ఇన్‌ఛార్జి జాయింట్ కలెక్టర్ గంగాధర్

విశాలాంధ్ర - బాపట్ల : డ్రగ్స్ ముప్పు నుంచి యువతను కాపాడుదామని ఇన్‌ఛార్జ్ జాయింట్ కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్ పిలుపునిచ్చారు.జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణ,నివారణ చర్యలపై సమన్వయం కోసం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి మత్తు పదార్థాల సమన్వయ కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ఇన్‌ఛార్జ్ జాయింట్ కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్ అధ్యక్షత వహించారు.ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాల ముప్పు నుంచి యువతను రక్షించడం అందరి ప్రధాన బాధ్యతగా భావించాలన్నారు.ప్రతి శాఖ ఒకే దిశలో కృషి చేస్తేనే ఫలితం వస్తుందని, పోలీసు,ఎక్సైజ్ శాఖలతో పాటు హెల్త్,ఎడ్యుకేషన్, పంచాయతీ రాజ్,సోషల్ వెల్ఫేర్ వంటి విభాగాలు కూడా చురుకుగా పనిచేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు,స్కూల్-కాలేజీల్లో జాగృతి సదస్సులు నిర్వహించాలన్నారు.మత్తు పదార్థాల వ్యాప్తిని అరికట్టడంలో సామాజిక సంస్థలు,స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకమని ఆయన పిలుపునిచ్చారు.గుంటూరు ఇంటెలిజెన్స్ బ్యూరో అదనపు ఎస్పీ బి.ఫణిరాజు శర్మ మాట్లాడుతూ డ్రగ్స్ వ్యాప్తి యువత జీవితాలను నాశనం చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు.ట్రైన్లు,బస్ స్టాండ్లు,పట్టణ శివారు ప్రాంతాల్లో పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని,గంజాయి తరలింపు,సరఫరాపై కఠిన నిఘా ఉంచాలని ఆయన ఆదేశించారు.ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాకు వచ్చే వలసలపై కూడా అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు గ్లోరియ,చంద్రశేఖర్, రామలక్ష్మి,మేజిస్ట్రీరియల్ సూపరింటెండెంట్ మల్లికార్జునరావు,క్రైమ్ డీఎస్పీ జగదీష్ నాయక్,బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు,ఇతర అధికారులు ఎన్జీవోలు పాల్గొన్నారు.

అదిగో పులి ...ఇదిగో పులి..!

విశాలాంధ్ర -కంభం : మండలంలోని నడింపల్లి ,ఎల్ కోట ,ఔరంగాబాద్ గ్రామాల్లో చిరుత పులి సంచరించే భయాలు ,పుకార్లతో పులి అక్కడుంది,ఇక్కడుంది అంటూ ప్రజలు భయాందోనళకు గురిఅయ్యారు. చిరుత అడుగు జాడలు ఉన్నాయనే అనుమానంతో గ్రామస్తులు సంబంధిత అటవీ శాక అధికారులకు మంగళ వారం రాత్రి సమాచారం ఇచ్చారు. దీంతో హుటాహుటిన ఫారెస్ట్ రేంజ్ అధికారి ఆనంద రావు తమబృందంతో అర్ధరాత్రి మూడు టీములుగా గాలింపు చర్యలు చేపట్టారు. సమాచారం మేరకు స్థానికులు పులి అడుగుజాడలు ఉన్న చోట తొక్కడం తో సరైన ఆనవాలు కానరాలేదని ఎఫ్ఆర్ ఓ తెలిపారు .తమకు చిరుత పులి సంచారం ఉందనే ఆనవాలు నిర్ధారించలేమని తెలిపారు.అనుమానం ఉన్నచోట కెమెరాలు అమర్చినామని గురువారం కెమెరాలో చూసి వివరాలు తెలుపుతామని పేర్కొన్నారు.

గ్రామస్తులు ఆరుబయట నిద్రించవద్దు :-

కందులాపురం ,సైదాపురం ,నడింపల్లి ,ఎల్ కోట ,ఔరంగాబాద్ గ్రామాల్లో ప్రజలు రాత్రి వేళల్లో ఆరుబయట నిద్రించ వద్దని ,తలుపులు వేసుకొని ఇంటి లోపలే ఉండాలని సూచించారు. పులి సంచారం కదిలికలు ఉంటే తమకు వెంటనే సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు .గాలింపు చర్యల్లో భాగంగా కందులాపురం గ్రామ సరిహద్దుల్లో ఉన్న మస్తాన్ స్వామి కొండ దర్గాలో లోఉన్నగుహలో వెళ్లి చూడటం జరిగిందన్నారు.

హెచ్ఐవీపై అవగాహన

విశాలాంధ్ర-టంగుటూరు : ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు డిస్ట్రిక్ట్ ఎయిడ్స్ ప్రివెన్షన్ కంట్రోలు యూనిట్ సహకారంతో మదర్ ల్యాండ్ సొసైటీ స్వచంద సంస్థ ఆధ్వర్యంలో టంగుటూరు గవర్నమెంట్ ఉన్నత పాఠశాల లో హెచ్ ఐ వి/ ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్ బాబు మాట్లాడుతూ హెచ్ ఐ, ఎయిడ్స్ సుఖవ్యాధుల గురించి, 2017ఎయిడ్స్ చట్టం గురించి హెల్ప్ లైన్ నెంబర్ 1097 ఉపయోగించి హెచ్ ఐ వి గురించినా సమాచారం తెలుసుకోవచ్చునని, హెచ్. ఐ వి. నాలుగు విధాలుగా వస్తుంది అని, సురక్షితం కానీ లైంగిక సంబంధాలు, సురక్షితం కానీ సూదులు సిరంజులు, పరీక్షించ బడని రక్తం, హెచ్ఐవి ఉన్న తల్లి నుంచి బిడ్డకు వస్తుందని చెప్పారు, హెచ్ ఐ వి అంటూ వ్యాధి కాదని అంటించుకునే వ్యాధి అని, ప్రతి ఒక్కరు దీని పై అవగాహన కలిగి ఉండాలి, ఏ ఆర్ టి మందులు వాడటం వల్ల తమ జీవిత కాలాని పెంచుకోవచ్చని చెప్పారు. విద్యార్థి విద్యార్థునులతో సైకిల్ ర్యాలీ ద్వారా అవగాహన కల్పించారు. ప్రాజెక్ట్ మేనేజర్ పి.రమేష్ బాబు, ఓ.ఆర్. డబ్ల్యు నాగ కోమలి, పి ఇ మస్తానమ్మ మరియు, స్కూల్ హెడ్మాస్టర్,తులసి ప్రభ, మరియు పి డి. అరుణ మరియు .టీచర్స్, విద్యార్థి, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

ఎమ్మెల్యే ఉగ్రకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని తూర్పు కట్టకిందపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పాలకుర్తి వెంకటేశ్వర్లు కు కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా పదవి లభించింది. కుటుంబ సభ్యుల తో కలసి వెంకటేశ్వర్లు బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసి శాలవతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

మల్లె తోటల్లో సమగ్ర సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - అద్దంకి : మల్లె తోటలలో సమగ్ర సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని ఉద్యాన శాఖఅధికారిణి ఎస్.దీప్తి సూచించారు.బుధవారం మండలంలోని ధేనువకొండ,గోపాలపురం గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ మల్లె తోటలలో మొగ్గ తొలుచు పురుగు నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు.మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.మొవ్వులో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరాకు 4 కేజీ లు మొవ్వులో పడేటట్లు వేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం బర్లీ పొగాకు సాగు చేయవద్దని సూచించారు.ప్రతి రైతు ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు .కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పృథ్వీసాయి,శివాని,యర్రా రాఘవయ్య,యర్రా చలపతి తదితరులు పాల్గొన్నారు.

పొగాకు నారుమడులు సాగుచేస్తే చర్యలు

విశాలాంధ్ర - జె.పంగులూరు : నల్లబర్లీ,తెల్లబర్లీ పొగాకు నారుమడి కాని,బర్లి పొగాకు పంట సాగు నిషేధించడమైనదని అందువలన పొగాకు నారు మడులు గాని,పొగాకు సాగు చేయడం కాని చేసినతో తగు చర్యలు తీసుకోబడునని మండల వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి తెలిపారు. మండలంలోని చిన్న మల్లవరం,పంగులూరు గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశంలో సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ 2025కు సంబంధించి పంట నమోదు కార్యక్రమం జరుగుచున్నదని పంట సాగుచేసిన ప్రతి రైతు తప్పనిసరిగ పంట నమోదు చేయించుకోవాలని,దీనివలన అనేక ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. అలాగే ప్రధానమంత్రి పంటల భీమా యోజన పథకం కింద భీమా చెల్లించాలని కోరారు.ఈ సమావేశములో వ్యవసాయ సహాయకులు వినయ్,శ్రావణి రైతులు పాల్గొన్నారు.